



మంత్రి లోకేష్ బాబును కలిసిన డా. కందుల గౌతమ్ నాగిరెడ్డి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

నవంబర్ : 28 గురువారం సంపుటి : 28 సంచిక : 279

# కూటమి నేతల మధ్య ఫ్లైయాష్ వివాదం

## - సీఎం చంద్రబాబు సీరియస్




(అగ్ని ప్రతినిధి,అమరావతి) వైఎస్ఆర్ జిల్లా రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. కూటమి నేతలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎంవో, జిల్లా అధికారులతో చంద్రబాబు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ఈ వివాదం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని.. కఠినంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. మొత్తం ఘటనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు..

## ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి



### - రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు) ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఫోటో ఓటర్ల జాబితాను ఏలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పక్కాగా రూపొందించడంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ. సూర్య కుమారి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ. సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తో కలిసి ఎస్ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుచున్న 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సూర్య కుమారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ కు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనది అని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను

2లో

## గంజాయి, డ్రగ్స్ పై ఇక యుద్ధమే







- గంజాయి విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్
- నిర్మూలనకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలి
- నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్

(అగ్ని ప్రతినిధి,అమరావతి)రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిస్థాయి నియంత్రణకు యుద్ధం చేయాలని, ఇకపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉక్కుపాదం మోపాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం మూడో సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ భేటీకి హెూంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌ను ఈగల్ గా( ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) మారుస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించారు. సభ్యులు పలు ప్రతిపాదనలు చేశారు.

### గంజాయి సాగు కట్టడికి టెక్నాలజీ వినియోగించుకోవాలి..,

ఈ సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ పలు ప్రతిపాదనలు చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు కట్టడికి పంట సాగును గుర్తించేలా అధునాతన టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. గంజాయి సాగు ధ్వంసానికి డ్రోన్లను వినియోగించాలని ఆదేశాలు జారీ చేసారు.

8లో

## మంత్రి లోకేష్ బాబును కలిసిన డా. కందుల గౌతమ్ నాగిరెడ్డి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 27): కందుల ఓబుల రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం గురించి సీఎం క్యాంపు ఆఫీసులో టీడీపీ యువనాయకులు , మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ బాబు ను డా.కందుల గౌతమ్ నాగి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. కందుల ఓబుల రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నందు కందుల ఓబుల రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమ ముహూర్తం గురించి చర్చించామని డా . కందుల గౌతమ్ నాగి రెడ్డి తెలియజేసారు. గౌతమ్ రెడ్డి వెంటశ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఉన్నారు .




## ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థులను నూతన ఓటర్లుగా చర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటర్ నమోదు ఫారాలు విద్యార్థులకు అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లు ఉంటే వాటిని పూర్తి స్థాయిలో సవరించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా కార్యక్రమంలో ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం పూర్తీ చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ సమయంలో ఇపి రేషియో, జండర్ రేషియో అంశాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటరుగా నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందజేయాలన్నారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని చెప్పారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించు కోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయ పక్షాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాజకీయ పక్షాల ప్రతినిధులు కూడా బూత్ స్థాయిలో ఏజెంట్స్ ను నియమించు కోవాలన్నారు.జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 మంది ఇఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి అక్టోబరు 29 నాటికి 18,19,566 మంది ఓటర్లుగా నమోదైవుందన్నారు. వారిలో 9,06,234 మంది పురుషులు ఉండగా 9,13,218 మంది మహిళలు, 114 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 2,183 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. 2025 ఓటర్ల జాబితాసవరణ షెడ్యూల్ ప్రకారం ఓటర్ నమోదు ప్రక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈ నెల నవంబర్ మాసంలో 9,10, 23 మరియు 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిసెంబరు 24 నాటికి క్లైయిమ్ లు అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తి చేస్తామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 6 వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామన్నారు . వంద శాతం ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓ లు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వర రావు, వర కుమార్, వెంకట శివ రామిరెడ్డి, ఎం. వెంకట సత్యనారాయణ, ఎ.ఈ.ఆర్.ఓ లు , వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, బీజేపీ ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం ప్రతినిధి రఘురాం తదితరులు పాల్గొన్నారు.



# విఓఎ లకు శిక్షణ కార్యక్రమం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(నవంబర్ 27): వై. పాలెం క్లస్టర్ లో ఏరియా కో ఆర్డినేటర్ డి.దానం అధ్యక్షతన బుధవారం విఓఏ ల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో ప్రాజెక్టు డైరెక్టర్ మేడం టి.వసుంధర మేడం మాట్లాడుతూ సిఐఎఫ్, వి.ఆర్.యఫ్, స్త్రీనిధి, ఉన్నతి, హెచ్.డి.ఐ యఫ్ రికవరీ లు డిమాండ్ ప్రకారం చెల్లించాలని, ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ప్రకారం ఇప్పించాలని బ్యాంక్ లింకేజీ కొత్త రుణాలు అవసరాల మేరకు ఇప్పించి అసెట్స్ గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. హెచ్.డి ఎపియం అదిశేష్ మాట్లాడుతూ ఈ నెలలో జరిగే జండర్ కార్యక్రమాలు ప్రతి విఓ లో నిర్వహించి ఆన్లైన్ లో ఎంటర్ చేయాలని తెలిపారు. ఐబి ట్రైనర్ విజయలక్ష్మి లోకోస్ లో సంఘాలు విఓ ల ప్రొఫైల్ ఎంటర్ చేసేవిదానం మొబైల్ బుక్కీపింగ్ సంఘాల గ్రేడింగ్ వచ్చే విధానం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియం శ్రీనివాసరావు, యల్ సి వెంకిరెడ్డి, స్త్రీనిది మేనేజర్ వీరారెడ్డి సిసి లు అకౌంటెంట్ ఐదు మండలాల విఓఏ లు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం( నవంబర్ 27): దశాబ్దాలుగా తాము ఔట్ సోర్సింగ్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని సమస్యలు పరిష్కరించాలంటూ గురుకుల పాఠశాల అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. ఈ మేరకు విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద 13 వ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రధాన డిమాండ్లు అయిన అవుట్ సోర్సింగ్ నుండి కాంట్రాక్టు పద్ధతులు మార్చాలని, 2002 పిఆర్సి ప్రకారం జీతాలను పెంచాలని, గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల పోస్టులను మెగా డీఎస్సీ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో బూదాల శాంతి సాగర్, బ్రహ్మ నాయక్ , పీటర్ పాల్, శేఖర్ విక్టర్ బాబు, కాకర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపూరు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 27): మండలం లోని కొత్తపల్లి, ఇడుపూరు గ్రామాలలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద పంటల యందు మారుకా మచ్చల పురుగును గమనించి ఉదృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50 శాతం ఈ సి 300 మి లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ 50 మి లీ వేప నూనె 300 మి తో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. హెచ్.ఓ రమేష్ మిరప పంటను పరిశీలించి కొమ్మ ఎండతెగులు గురించి, దాని నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి కొత్తపల్లి, ఇడుపూరు గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మినుము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతులు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ఇడుపూరు రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా, సాయిరామ్ రైతులు పాల్గొన్నారు.



# శానిటైజర్ వర్కర్లకి, వాచ్ మెన్ కు డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలి - సిఐటియు

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 27): ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటైజర్ కార్మికులకు వాచ్మెన్ డ్యూటీ సర్టిఫికెట్లు జాయినింగ్ ఆర్డర్ కాపీలు ఇవ్వాలని బుధవారం గిద్దలూరు ఎంఈఓ కావడి వెంకటేశ్వర్లు కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల, కళాశాల శానిటైజర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో దాదాపు 75 మంది వివిధ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ శానిటైజర్ కార్మికులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాచ్మెన్లు పనిచేస్తున్నా జాయినింగ్ ఆర్డర్ కాపీలు లో గానీ డ్యూటీ సర్టిఫికెట్లు గానీ లేవని వీరందరికీ జాయినింగ్ ఆర్డర్ కాపీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం వేసి చాలా పాఠశాలలలో పనిచేస్తున్న శానిటైజర్ వర్కర్లను తొలగించడం జరిగిందని అన్నారు.ఈ తొలగింపులు ఆగాలంటే పాఠశాలలో పనిచేస్తున్న శానిటైజర్ కార్మికులకు అందరికీ ఆర్డర్స్ కాపీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు.ప్రభుత్వ జిల్లా పరిషత్ స్కూల్ లలో పనిచేస్తున్న వాచ్మెన్ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గిద్దలూరు మండలం ఎంఈఓ స్పందిస్తూ పై అధికారులతోటి సంప్రదించి అందరికీ ఆర్డర్స్ కాపీ డ్యూటీ సర్టిఫికెట్లు ఇస్తామని అన్నారు.ప్రతి శానిటైజర్ వర్కర్, స్కూల్ వాచ్మెన్ ఆయా స్కూల్లో రిజిస్టర్లో సంతకాలు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.కె షాబీర, మల్లీశ్వరి వై, రాధా, జహీరా, తహరున్, జి చంద్రపాల్, సీఐటీయూ నాయకులు జి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం




## - అంగన్వాడీ సూపర్వైజర్ కృష్ణవేణి

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 27): మండలం లోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహ రహిత భారత్ అనే కార్యక్రమం పై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ బాల్య వివాహ రహిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాలు చేయడం వల్ల బాలికలు అనారోగ్యం బారినపడతారన్నారు. బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. 18 సంవత్సరాల వరకు బాలి కలకు వివాహాలు చేయకూడదన్నారు. దీనివల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు కలుగుతాయన్నారు. విద్యా వికాసాలకు బాల్యవివాహాలు అవరోధం అని అన్నారు. బాల్యవివాహాలను చేయకుండా గ్రామాల్లో అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



## - ఎంపీడీవో జాన్ సుందరం

అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 27): బాల్య వివాహం ఒక సామాజిక నేరమని ఇది బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి అడ్డంకిగా మారి, వారి కలలను సాకారం చేసుకోవడంలో అడ్డుకుంటుందని, ఎంపీడీవో జాన్ సుందరం తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు నా వంతు కృషి చేస్తాననీ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. నా కుటుంబం, చుట్టుపక్కల ప్రాంతాలలో, లేదా సమాజంలో ఎలాంటి బాల్య వివాహం జరుగకుండా చూస్తానని, బాల్య వివాహాలకు సంబంధించిన ఎలాంటి ప్రయత్నాన్ని పంచాయితీ లేదా ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తానని, ప్రతి పిల్లవాడి విద్యా హక్కు, భద్రత కోసం నా గొంతు వినిపిస్తానని బాల్య వివాహ-రహిత భారత్ నిర్మాణం కోరకు నా వంతు కృషి చేస్తాననీ ప్రతిజ్ఞ చేయించారు.

# మొక్కలు నాటిన కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు




అగ్నిన్యూస్,మార్కాపురం(నవంబర్27): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో బుధవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క - అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొని మొక్కలు నాటి, మాట్లాడుతూ మొక్కల యొక్క ఆవశ్యకతను, మొక్కలను పెంచడం వల్ల వచ్చే ఉపయోగాలను తెలిపారు. అలానే కళాశాల దగ్గరలో గల పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోపెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి అనిల్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రంగ నాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధవిభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళిజే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు... బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 27): స్థానిక డ్వాక్రా బజార్ వెలుగు కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి, మండలాలకు సంబంధించిన వివో ఏ లకు ప్రాజెక్టులో నిర్వహిస్తున్న రుణాల రికవరీ, ఉమెన్ లేడ్ ఎంటర్ప్రైజెస్ ఎస్ ఎస్ హెచ్ జి ఇన్కమ్ ప్రొఫైల్ యాప్ సర్వే గురించి బ్యాంకు రుణాల గురించి ముఖ్యంగా బాల్య వివాహాల గురించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి జండర్ విషయాల పైన వివో ఏ లకు మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి వసుంధర, వివో ఏ లకు రివ్యూ నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో పేదలతో పనిచేస్తున్న గ్రామ సంఘ వివోఏలు చక్కగా పనిచేయాలని అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మహిళా సంఘ సభ్యులు అందరూ తీసుకున్న రుణాలు ద్వారా జీవనోపాలను మెరుగుపరచుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు. సమావేశానంతరం వెలుగు సిబ్బంది వివోఏలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుండి హెచ్డిఎఫ్సి బ్యాంక్ వరకు జెండర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఐబి నరసింహారావు, ఎస్వీఈపీ ఏ.పీఎమ్ సుబ్బారావు, తర్లుపాడు ఏపిఎం రమేష్, మార్కాపురం ఏ.పి.యం. డి పిచ్చయ్య, శ్రీనిధి మేనేజర్ సులోచన, ఎల్ సి నాగభూషణం, సీసీలు, వివో ఎల్ అందరూ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## కేంద్ర రవాణా మంత్రిని కలిసిన ఎంపీ మాగుంట

(అగ్ని ప్రతినిధి,ఒంగోలు)ఢిల్లీలో రోడ్డు, రవాణా మరియు రహదారుల శాఖా కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ నిఆయన కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలోని పలు సమస్యలను, అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళినారు.

1. కంభం - పాపినేనిపల్లి రోడ్డు
2. మార్కాపురం- తర్లుపాడు రోడ్డు
3. యర్రగొండపాలెం - దుర్గి రోడ్డు
4. ఊళ్ళపాలెం- వేములపాడు రోడ్డు
5. యస్ కె రోడ్డు- భైరవకోన రోడ్డు
6. కనిగిరి- గుడిపాడు రోడ్డు
7. కురిచేడు- దొనకొండ రోడ్డు
8. నాయుడుపాలెం- ఒంగోలు/ నంద్యాల రోడ్డు
9. కారుమంచి- ఈతముక్కల- మోటుమాల రోడ్డులో బుకింగ్ హామ్ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు
10. త్రోవగుంట- చదలవాడ బైపాస్ రోడ్డు లో విద్యుత్ దీపాల ఏర్పాటు
11. శానికవరం గ్రామం, దోర్నాల- కుంట నేషనల్ హైవే నుండి సర్వీస్ రోడ్ ఏర్పాటు గురించి చర్చించామని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు

## అయ్యప్ప స్వాముల అన్నదానానికి

### 500 కిలోల బియ్యం ఇచ్చిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (నవంబర్ 27): యర్రగొండపాలెం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం కార్యక్రమానికి 500 కేజీల బియ్యం ను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ సత్తిరెడ్డి, ఆవుల కోటిరెడ్డి,ముసలారెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, పలువురు వైసీపీ నాయకులు, వైసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమ మద్యం స్వాధీనం




అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 27): మండలం లోని దిగువమెట్ట గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న తమ్మినేని గిరిబాబు అనే వ్యక్తి ని అదుపులోకి తీసుకొని అతని వద్ద వున్న 15 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకొన్నట్లు గిద్దలూరు సిఐ సురేష్ బాబు తెలిపారు.అతనిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ తెలిపారు.

# బాల్య వివాహలతో అనర్థం - ఎంపిడిఓ వీరాభద్రాచారి



అగ్ని న్యూస్, కంభం (నవంబర్ 27):బాలల బంగారు భవిష్యత్తు కొరకు,బాలల హక్కుల పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ సమిష్టి గా బాల్య వివాహాల నివారణకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన నిర్ణయానికి మనందరం చేయి చేయి కలుపుదాం అని ఎంపిడివో వీరభద్రాచారి అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయం లో ఎంపీపీ తులసమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల ను. ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బాల్య వివాహాలు ఒక దురాచారమని,బాల్య వివాహాలు బాలికల విద్య,రక్షణ,ఆరోగ్యం ,అభివృద్ధికి ఆటంకం కలిగించేది గా ఉంటుందనీ అన్నారు. తొలుత కేంద్ర మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి మంత్రిత్వ శాఖ లాంచింగ్ చేసిన" బాల్య వివాహాలు రహిత భారత్" వీడియో ప్రత్యక్ష ప్రసారం తిలకించారు. అనంతరం బాల్యవివాహాల రహిత భారతదేశం ప్రతిజ్ఞను చేశారు. వద్దు వద్దు బాల్య వివాహాలు వద్దు ,బాలికల చదువు- దేశానికి వెలుగు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 మాల్యాద్రి ,ఎంఈఓ 2 టి శ్రీనివాసరావు, ఈ ఓ అర్ డి విజయలక్ష్మి ,జెడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి, కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య ,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ చెంచు లక్ష్మి, లార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి చిట్లూరి ఏలియా, అర్ధవీడు స్పీడు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డి యోబు ,మండల సమాఖ్య సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం

V GROW DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

RK అగ్ని న్యూస్ The Power Of Truth
28 గురువారం , నవంబర్ 2024

# గంజాయి, డ్రగ్స్ పై ఇక యుద్ధమే

మొదటి పేజి తరువాయి

పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈగల్ కమిటీలు ఏర్పాటుగంజాయి, డ్రగ్స్ నియంత్రణతో పాటు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాలపరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటుచేయాలి. కమ్యూనిటీ పోలిసింగ్ కూడా జరగాలి. మహిళా సంఘాలు, ఆశా వర్కర్లను కుడా భాగస్వామ్యం చేయాలి. డ్రగ్స్ దుష్పరిణామాలపై పాఠ్యాంశం రూపొందించి విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉంది. గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారి ఫోటోలను ప్రత్యేక వెబ్ సైట్ లో, పోలీస్ స్టేషన్ లో పొందుపర్చాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## గంజాయి, డ్రగ్స్  విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమం కట్

గంజాయి, డ్రగ్స్ వలన యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోతుంది. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఇప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే అనేక సమస్యలు ఎదుర్కోక తప్పదని సబ్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. గంజాయి, డ్రగ్స్  విక్రయించే వారి కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసే ఆలోచనను మంత్రుల ఉపసంఘం సమావేశంలో చర్చించింది. దీని వలన గంజాయి, డ్రగ్స్ ను అరికట్టే అవకాశం మెరుగుపడుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయాన్ని అమలు చెయ్యడానికి సాధ్యాసాధ్యాలు, ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధానాలు కూడా అధ్యయనం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

## గంజాయి దుష్పరిణామాలను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూశా

పాదయాత్ర సమయంలో గంజాయి బాధిత కుటుంబాల వేదనను ప్రత్యక్షంగా చూశా. అనేక కుటుంబాలు నన్ను కలిశాయి. గంజాయికి ఎలాగైనా ఫుల్ స్టాప్ పెట్టాలని మహిళలంతా కోరారు. వీరంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. కాబట్టి వీటి నియంత్రణకు పోలీసులు ఫీల్డ్ లోకి అగ్రెసివ్ గా వెళ్లాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పంజాబ్ లో డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అధ్యయనం చేయాలని, ఇన్ ఫ్లూయెన్సర్స్ తో అవగాహన కల్పించాలన్నారు. ఈగల్ టీమ్ కు న్యాయపరమైన శిక్షణ కోసం సెమినార్ నిర్వహించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా మెగా ర్యాలీ నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఇప్పటికే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972నుసీఎం చేతులమీదుగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈగల్ లోగోను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టబోయే కార్యక్రమాలను పోలీసు ఉన్నతాధికారులు వివరించారు.

## ప్రత్యామ్నాయ పంటలకు గిరిజన సంక్షేమ శాఖ సహకారం

గంజాయి పండించకుండా అవగాహన కల్పించడం తో పాటు వారికి ప్రత్యామ్నాయం కూడా కల్పిస్తున్నాం అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఈ సమావేశంలోపేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆమె సమావేశంలో వివరించారుఈ సమావేశంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నార లోకేష్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనితతో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ ఆకే రవికృష్ణ, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## రాచర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీఐ రామకోటయ్య

అగ్ని న్యూస్, గిద్దలూరు (నవంబర్ 27):  గిద్దలూరు సీఐ జె.రామకోటయ్య  రాచర్ల పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్లను పరిశీలించారు. రికార్డులన్నీసక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును తెలుసుకున్నారు.గంజాయి, జూదంపై ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)